


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 586 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర 15 శనివారం నవంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం

## జూబ్లీహిల్స్‌లో బ్లాక్ బస్టర్ కొట్టిన కాంగ్రెస్


- భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించిన నవీన్ యాదవ్
- కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఎగ్జిట్ పోల్స్ చెప్పిన "సింహగర్జన"



2

## ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురం

- రూ.20 కోట్లతో 19 ఆలయాల అభివృద్ధి పనులు... దేవాదాయ శాఖ సి.జి.ఎఫ్. నిధులు
- శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధికి రూ.6 కోట్లు కేటాయింపు
- జీర్ణావస్థకు చేరిన ఆలయాలకు పూర్వ వైభవం
- పిఠాపురం నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష



2



## సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ఏపీ ఆతిథ్యం

# ఎంతో గర్వకారణం

- ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్
- పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని ఎంచుకోవాలి
- దార్శనిక నాయకత్వం, స్పీడ్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఏపీ సొంతం
- వికసిత భారత్ లో భాగంగా ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం
- విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేష్

2

విశాఖపట్నం, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 :
సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఏపీ ఆతిథ్యం ఇస్తుండటం ఎంతో గర్వకారణంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ మీ అందరికీ సుందర విశాఖపట్నంలో స్వాగతం పలకడం గౌరవంగా భావిస్తున్నాను. భారతదేశం ప్రపంచ ఆర్థిక వృద్ధికి ఇంజన్ గా నిలుస్తున్న సమయంలో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తుండటం ఎంతో గర్వకారణంగా ఉంది. పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీని ఎందుకు ఎంచుకోవాలని చాలామంది నన్ను అడుగుతారు. అందుకు మూడు కారణాలు ఉన్నాయి. మొదటిది అనుభవం కలిగిన దార్శనికత కలిగిన నాయకత్వం. ఆయన మరెవరో కాదు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. వారసత్వాన్ని నిర్మించే అవకాశం రాజకీయ నాయకులకు జీవితంలో ఒక్కసారి మాత్రమే అవకాశం వస్తుంది. కానీ రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడుకి రెండో వారసత్వాన్ని నిర్మించే అవకాశం ఇచ్చారు. అదే అమరావతి, విశాఖపట్నం.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

- కీలకపాత్ర పోషించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డిల ప్రచార హోరును ప్రశంసించిన మంత్రులు

హైదరాబాద్, సింహగర్జన సంపాదకుడు, డా సునీల్ కుమార్ యాండ్ర, నవంబర్ 14 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంతో రాష్ట్రం అంతటా సంబరాలు జోరందుకున్నాయి. జూబ్లీహిల్స్ గడ్డ సీఎం రేవంత్ రెడ్డి గారి అడ్డ అని, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కార్యకర్తలు అంబరాన్నంటిన ఆనందోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోరబండ డివిజన్ ఇంచార్జ్, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, యూసఫ్‌గూడా డివిజన్ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, అలాగే కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రత్యేకంగా అభినందించారు.



2



2

## ఎర్రచందన అక్రమ రవాణాని అడ్డుకున్న ప్రజలు

- స్మగ్లర్ల వాహనాన్ని వెంబడించి పట్టుకున్న అప్పినపల్లి గ్రామస్తులు
- అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యాన్ని మెచ్చుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే స్మగ్లర్లను పట్టుకొన్నామన్న ప్రజలు






2

## ఢిల్లీ బాంబు సూత్రధారి ఉమర్ నబీ ఇంటిని పేల్చేసిన భద్రత బలగాలు

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 :
జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం ఉదయం భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టాయి. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాయి. పుల్వామా జిల్లాలో శుక్రవారం చేపట్టిన ఓ కీలక ఆపరేషన్‌లో ఢిల్లీ బాంబు పేలుళ్ల కేసులో కీలక నిందితుడైన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన ఇంటిని పేలుడు పదార్థాలతో ధ్వంసం చేశారు. ఉగ్రవాద కార్యకలాపాలకు ఈ ఇల్లు అడ్డాగా మారింద న్న పక్కా సమాచారంతో భద్రతా ఏజెన్సీలు ఈ కఠిన చర్య తీసుకున్నాయి. పుల్వామాకు చెందిన ఉమర్ నబీ గతంలో ఢిల్లీలో జరిగిన వరుస బాంబు పేలుళ్లలో ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. అప్పటి నుంచి పరారీలో ఉన్న అతడు, కశ్మీర్ లోయ లో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

గత 25 రోజులపాటు అత్యవసర పరిస్థితులు తప్ప పాలకుర్తి నియోజకవర్గానికి రాకుండా, పార్టీ పిలుపు మేరకు ఇద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పూర్తిస్థాయిలో పనిచేశారని పేర్కొన్నారు. ఒకరు బోరబండ డివిజన్, మరొకరు యూసఫ్‌గూడా డివిజన్లో ప్రజలను నేరుగా సంప్రదిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం తమదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించారని వారు అన్నారు. ఎమ్మెల్యే దృఢసంకల్పం, కృషి, ప్రజలతో నేరుగా మమేకం కావడం నవీన్ యాదవ్ విజయంలో కీలకపాత్ర పోషించగలిగారని మంత్రులు అభినందించారు. ఈ విజయంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం మరింత బలపడిందని వారు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని, విజయోత్సవాలను ఘనంగా జరిపారు.

# ఎర్రచందన అక్రమ రవాణాని అడ్డుకున్న ప్రజలు

తిరుపతి, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : ఎర్రచందనం అక్రమ రవాణాపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఆయన అందిస్తున్న భరోసా ప్రజల్లో చైతన్యం నింపుతోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చిత్తూరు జిల్లా అప్పినపల్లి గ్రామస్తులు ఎర్రచందనం దొంగల ఆటకట్టించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకుని దుంగలను అటవీశాఖ అధికారులకు పట్టించారు. అక్రమంగా రవాణా చేస్తున్న 10 ఎర్రచందనం దుంగలను, ఆ గ్రామ ప్రజల సహకారంతో శుక్రవారం ఉదయం అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ లో సహకరించిన అప్పినపల్లి గ్రామస్తులను పవన్ కళ్యాణ్ అభినందించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలకు తమవంతు సహకారం అందించాలన్న ఉద్దేశంతోనే దుంగల దొంగల వాహనాన్ని వెంబడించినట్టు అప్పినపల్లి గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ పులిచర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక టవెరా వాహనం అనుమానాస్పదంగా దూసుకువెళ్లింది. అటవీ అధికారులు ఆ వాహనాన్ని వెంబడించగా, వారు బెంగళూరు వైపు వేగంగా వెళ్లిపోయారు. మార్గమధ్యంలో వాహనం నుంచి దూకి ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. వాహనంలో ఉన్న డ్రైవర్ వేగంగా నడుపుకొంటూ ముందుకు వెళ్లాడు. అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో చిత్తూరు జిల్లా, అప్పినపల్లి గ్రామస్తులు ఆ వాహనాన్ని వెంబడించారు. దీంతో డ్రైవర్ కూడా వాహనాన్ని ఒక పక్కన ఆపి పారిపోయాడు. అటవీశాఖ అధికారులు, పోలీసులు ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా 10 ఎర్రచందనం దుంగలు దొరికాయి. సమాచారాన్ని అటవీ అధికారులు ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి



తీసుకువచ్చారు. ఎర్ర చందనం దొంగల ఆటకట్టించే క్రమంలో గ్రామస్తులు చూపిన చొరవ, ధైర్యాన్ని పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారు. అటవీశాఖ అధికారులు, పోలీసులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురం

మంగళగిరి, సింహగర్జన సంపాదకుడు, డా సునీల్ కుమార్ యాండ్ర, నవంబర్ 14 : పిఠాపురం నియోజకవర్గం పరిధిలో 10వ శక్తిపీఠం శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయాలు, శ్రీపాద శ్రీ వల్లభ పీఠం కొలువై ఉన్నాయి. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికను వేగంగా ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రఖ్యాత ఆలయాలతోపాటు నియోజకవర్గంలో జీర్ణావస్థకు చేరిన ఆలయాలను ఇప్పటికే గుర్తించామనీ, వాటికి పునరుజ్జీవం కల్పించే పనులుకు అవసరమైన నిధులు దేవాదాయ శాఖ సమకూరుస్తుందని తెలిపారు. దేవాదాయ శాఖ సహకారంతో ఆలయాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు. ప్రధాన ఆలయాలు అయిన శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి, శ్రీపాద శ్రీ వల్లభస్వామి ఆలయాలతోపాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఇప్పటికే దేవాదాయ శాఖ సూత్రప్రాయంగా అంగీకరించిందనీ, మ్యాచింగ్ గ్రాంట్ తో నిధులు మంజూరు చేస్తారన్నారు. ఇందులో రూ.6 కోట్లు శ్రీ పురూహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. మరో నాలుగు ఆలయాలను ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు ముందుకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు.

శుక్రవారం పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష చేశారు. కార్తీక మాసంలో ఆలయాల్లో భక్తులకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. చివరి కార్తీక సోమవారం సందర్భంగాను, కార్తీక మాసం ముగిసే రోజునా ఆలయాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉండవచ్చనీ, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మహిళా భక్తులకు దర్శనాలు, పూజల దగ్గర ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయాల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పిఠాపురం నియోజక వర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. అందులో భాగంగా దేవాలయాల అభివృద్ధి, టెంపుల్ టూరిజంలో భాగంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకున్నాయి. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో చర్చించి పిఠాపురం పరిధిలోని ఆలయాల అభివృద్ధికి నిధులు కోరాము. ప్రధాన ఆలయాలతో పాటు మొత్తం 19 ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రముఖ శక్తి పీఠం శ్రీ పురూహుతికా అమ్మవారి ఆలయం, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయాలకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేస్తున్నామన్నారు.

**-మండపాల నిర్మాణం... కోనేరు మరమ్మతులు**

శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సుమారు రూ.6 కోట్లు వెచ్చించి పిండ ప్రదాన మండపం, అన్నదాన మండప నిర్మాణంతోపాటు కోనేరు మరమ్మతులు చేపట్టేందుకు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇప్పటికే నిధులు మంజూరు చేసేందుకు దేవాదాయ శాఖ ఆమోదం లభించింది. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మ్యాచింగ్ గ్రాంట్ తో మంజూరు అయ్యింది. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి అయిన శ్రీ పురూహుతికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేయిస్తున్నాం. పిఠాపురం శ్రీ సీతారామాంజనేయ ఆశ్రమం అభివృద్ధికి రూ.60 లక్షలు, శ్రీ జై గణేష్ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.65 లక్షలు, చిత్రాడలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.70 లక్షలు కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు ఇచ్చేందుకు దేవాదాయ శాఖ అంగీకరించింది. వీటితోపాటు జీర్ణావస్థకు చేరిన పలు ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ముందుకు వచ్చింది. పిఠాపురం మండలం నవ ఖండ్రవాడలోని శ్రీ నక్కుల్లమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ రామాలయం, గొల్లప్రోలు శ్రీ సిరితల్లి ఆలయం, తాటిపర్తిలోని శ్రీ మార్కండేయసహిత భద్రావతి భావనరుషి స్వామి వారి ఆలయాలను పవన్ కళ్యాణ్ చొరవతో ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు దేవాదాయ శాఖ అంగీకారం తెలిపింది. సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలిచే ఆలయాల పరిరక్షణ అందరి బాధ్యత. ఆలయాల పరిరక్షణ, భద్రత, అభివృద్ధికి అధికారుల బాధ్యతల నిర్వహణతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకం అన్నారు.

# ఏపీలో భారీ పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్...


**సీఎం చంద్రబాబుతో భేటీలో కీలక నిర్ణయం-- సీఐఐ సదస్సులో రిలయెన్స్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ**

**- రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ అంగీకారం- ఏఐ డేటా సెంటర్, సోలార్ ప్లాంట్, ఫుడ్ పార్క్ ఏర్పాటుకు ప్రకటన**

**- 1 గిగావాట్ సామర్థ్యంతో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ నిర్మాణం- కర్నూలులో 170 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్**

**- వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు**

విశాఖపట్నం, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. విశాఖ నగరంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో రిలయెన్స్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.ఎస్.ప్రసాద్, ఆర్‌ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావు ముఖ్యమంత్రితో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా 1 గిగావాట్ సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన జిపియులు, టిపియులు, ఏఐ ప్రాసెసర్‌లతో కూడిన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏపీలో ఈ సెంటర్ పనిచేస్తుంది. ఈ రెండు కేంద్రాలతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ అవతరించనుంది. ఈ ఏఐ డేటా సెంటర్ విద్యుత్ అవసరాల కోసం ప్రత్యేకంగా 6 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును కూడా రిలయెన్స్ నిర్మించనుంది. దీంతో పాటు కర్నూలులో 170 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యాలతో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంపై నమ్మకంతో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన రిలయెన్స్ అధినేత ముఖేశ్ అంబానీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.



# ఢిల్లీ బాంబు సూత్రధారి ఉమర్ నబీ ఇంటిని పేల్చేసిన భద్రత బలగాలు

అతడి ఇంటిని ఉగ్రవాదు లు ఆశ్రయం కోసం, ఆయుధాలు దాచేం దుకు ఉపయోగిస్తున్నట్లు నిర్ధారించుకున్న తర్వాత భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ ఆపరేషన్ కోసం ముందుగా ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ అధీనంలోకి తీసుకున్నాయి. స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పటిష్ఠమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశాయి. అనంతరం, నియంత్రిత పేలుడు పదార్థాలను ఉపయోగించి ఇంటిని పూర్తిగా నేలమట్టం చేశాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఆపరేషన్‌ను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కశ్మీర్‌లోని ఉగ్రవాద శ్రేణులకు గట్టి హెచ్చరిక పంపినట్లయిందని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. ఉగ్రవాదులకు, వారికి సహకరిస్తున్న వారికి ఇకపై స్థానం లేదని స్పష్టం చేసేందుకే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఈ కూల్చివేత అనంతరం పుల్వామా జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసి, తనిఖీలను ముమ్మరం చేశారు.

# సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ఏపీ ఆతిథ్యం ఎంతో గర్వకారణం

**- ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్**




పెట్టుబడులకు ఏపీనే ఎందుకు ఎంచుకోవాలనేందుకు రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ప్రస్తుతం వేగవంతమైన ప్రపంచంలో మనం ఉన్నాం. మార్కెట్లు, నియంత్రణలు, సాంకేతికత నిరంతరం మారుతున్న ఈ వేగవంతమైన ప్రపంచంలో స్పీడ్ అనేది చాలా ముఖ్యం. నేను వేలాది మంది పెట్టుబడుదారులను, కార్పొరేట్లను కలిశాను. ఒక్క అంశంపై వారందరిలోనూ ఏకాభిప్రాయం ఉంది. అదే స్పీడ్. కంపెనీ ఎంత వేగంగా అడుగులు వేస్తుందో, ప్రభుత్వాలు కూడా అంతే వేగంతో స్పందించాలని వారు కోరుకుంటున్నారు. భూమి కేటాయింపులు దగ్గర నుంచి అనుమతులు, ఆమోదాలు, ప్రోత్సహకాలు.. ఇవన్నీ ప్రాజెక్ట్ ప్రారంభమయ్యేలోగా మంజూరు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో మీ కంపెనీ వేగాన్ని మించి మేం వేగంతో పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది**

మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఒకసారి మీతో చేతులు కలిపిన తర్వాత, అది మీ ప్రాజెక్ట్ కాదు.. అది మా ప్రాజెక్ట్ అవుతుంది. వ్యాపారాన్ని విజయవంతం చేయడంతో పాటు అవసరమైన సంస్కరణలు, విధాన మార్పులను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఈ అద్భుతమైన అవకాశాన్ని మాకు ఇచ్చినందుకు మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఇక్కడి అవకాశాలను అన్వేషించేందుకు సమయం కేటాయించాలని కోరుతున్నాను. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిదుతామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు

# జూబ్లీహిల్స్ లో బ్లాక్ బస్టర్ కొట్టిన కాంగ్రెస్

హైదరాబాద్, సింహగర్జన సంపాదకుడు, డా సునీల్ కుమార్ యాండ్ర, నవంబర్ 14 : తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బస్టర్ కొట్టి%శీ%ది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆది నుంచి ఆధిక్యతల కొనసాగిస్తూ చివరి రౌండ్ వరకు తన ఆధిక్యతను ప్రదర్శించాడు. మొదటి, రెండో రౌండ్లతో పాటు మూడో రౌండ్ ముగిసే సరికి ఆయన 6042 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చి లెక్కింపు పూర్తయ్యే సరికి 24, 758 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. మొదటి రౌండ్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు 8911, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతకు 8864 ఓట్లు రాగా ఇక్కడి నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 2167 ఓట్లు సాధించారు. మొదటి రౌండులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 62 ఓట్ల ఆధిక్యం సాధించారు. రెండో రౌండ్ పూర్తయ్యే సరికి ఆయనకు మూడు వేల ఓట్ల లీడ్ వచ్చింది. రెండో రౌండ్లోనూ కాంగ్రెస్ పార్టీ 9,691 ఓట్లు సాధించి 1144 ఓట్ల ముందంజలో నిలిచింది. ఇదే రౌండ్లో బీఆర్ఎస్ కు 8,609 ఓట్లువచ్చాయి. మూడో రౌండ్లో నవీన్ యాదవ్, 3,100 ఓట్ల లీడ్ సాధించారు. ఆ క్రమంలో 8 రౌండ్ల లెక్కింపు ముగిసే సరికి 23,163 వేల మెజార్టీతో కొనసాగుతుండగా చివరి రౌండ్ వరకు వచ్చే సరికి 24, 758 గెలుపును స్వంతం చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో ఆది నుంచి తమ గెలుపు ఖాయంగా భావించిన కాంగ్రెస్ వ్యక్తం చేస్తుంది. ఇదిలా ఉండగా జూబ్లీహిల్స్ ఫలితాలతో ఫుల్ జోష్ మీద ఉన్న కాంగ్రెస్ క్యాడర్ గాంధీ భవన్ తో పాటు ఆయా ప్రాంతాల్లో సంబరాల్లో మునిగి తేలుతున్నాయి.




# ఏపీలో డ్రోన్ ట్యాక్సీలు

విశాఖపట్నం, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలో రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలు అభివృద్ధి చేస్తామని తెలిపారు. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు కేంద్రం సాయం అందించాలని కోరారు. శుక్రావారం రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ వేదికపై సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.



# కోనసీమ తిరుమల వాడపల్లి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాం

**- విక్టరీ వెంకట్ రెడ్డి అందజేసిన రూ.20 లక్షల విలువైన బ్యాటరీ కార్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

వాడపల్లి, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త విక్టరీ బజార్స్ అధినేత గొలుగూరి వెంకట్ రెడ్డి అందజేసిన రూ.20లక్షల విలువైన బ్యాటరీ కార్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ట్రయల్ రన్ లో పాల్గొన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు ఉపయోగపడే బ్యాటరీ కార్లను అందించిన విక్టరీ బజార్స్ అధినేత గొలుగూరి వెంకటరెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ప్రధాని మోడీ సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రసాద్ స్కీమ్ లో రూ.96 కోట్ల నిధుల కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, దేవాదాయశాఖ, రుడా, ఓఎన్జీసీ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. రూ.12కోట్లతో శ్రీనివాసం పేరుతో రూములు, డార్మిటరీల నిర్మాణం జరుగుతుందన్నారు. వాడపల్లి నుంచి రావులపాలెం వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.6 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సంక్రాంతికి వాడపల్లిలో సంక్రాంతి సంబరాలు, గోదాదేవి కళ్యాణం నిర్వహించనున్నామని తెలిపారు. లొల్ల లాకులను అభివృద్ధి చేసి నేషనల్ లెవెల్ బోట్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో వాడపల్లిని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కృషి చేస్తున్నారని తెలిపారు. దాతలు ముందుకు వస్తున్నారన్నారు. గత ఆరు నెలలుగా విక్టరీ బజార్స్ ఆధ్వర్యంలో ట్రయల్ రన్ గా ఒక ఉచిత బస్సు నడుపుతున్నారని, ఒక్కో బ్యాటరీ వాహనంలో 14 మంది ప్రయాణించేలా, రెండు బ్యాటరీ వాహనాలు అందజేశారని తెలిపారు.





భవిష్యత్తులో సైతం మరింత సహకారం అందిస్తామని వారు తెలిపారని, వారికి వ్యాపార అభివృద్ధి జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాయల జగన్నాథం, ముళ్ళపూడి భాస్కరరావు, పాలూరి సత్యానందం, తోట రజిని, ఏపుగంటి రాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలే విజ్ఞాన భాండాగారాలు,ఆధునిక దేవాలయాలు

**- పుస్తక పఠనంపై బాలలు-**

**యువత దృష్టి సారించాలి**

**- గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం**

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : కొత్తపేట శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చదువుల తల్లి సరస్వతీ దేవి, భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాలను విజ్ఞాన భాండాగారాలు, ఆధునిక దేవాలయాలు అని పేర్కొన్నారు. అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి మహామహులు గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరిలా పనిచేసి సమాజ విద్యాభివృద్ధికి అపార సేవలు చేశారని గుర్తుచేశారు. ప్రతి ఏటా నవంబర్ 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం సంప్రదాయమని తెలిపారు. నెహ్రూకి చిన్నారులంటే అపారమైన అభిమానమున్న విషయం ఈ సందర్భంలో ప్రస్తావించారు. డిజిటల్ యుగంలో పుస్తక పఠనం కొంత వెనుకబడినా, పుస్తకాలు మేథాశక్తి, ఆలోచనా సామర్థ్యాలను పెంపొందిస్తాయని, బాలలు%-%యువత తప్పనిసరిగా పుస్తక పఠన అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.
ఏ రోజుల్లో గ్రంథాలయాలు జ్ఞానార్జన కేంద్రాలుగా వెలిగాయో, ఆ రోజులు తిరిగి రావాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తపేట గ్రంథాలయ భవనం తన హయంలోనే నిర్మించబడిందని, అప్పుడు జీఎంసి బాలయోగి, కోడెల, మెట్ల వంటి ప్రముఖ నాయకులు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సంగతులను గుర్తుచేశారు. విద్యా%-%గ్రంథాలయ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీల అభివృద్ధి జరుగుతుందని, కొత్తపేట పరిధిలోని గ్రంథాలయాల అభివృద్ధికోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం, విల్లా మారుతీ, తమ్మన సాయి ప్రసాద్, యెలిశెట్టి ప్రభాకర్, వాసంశెట్టి సత్యనారాయణతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సొంత పార్టీకి డిపాజిట్లు తెచ్చుకోలేకపోయిన ఏస్ స్ట్రాటజిస్ట్ పీకే !



బీహార్, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : చపాతి ఎలా చేయాలో క్లాస్‌లో చెప్పడం వేరు.. కానీ నేరుగా చేసి చూపించడం వేరు. అద్భుతంగా చెప్పేవారు.. చేసేటప్పుడు అసలు చేయలేకపోవచ్చు. ఎందుకంటే థియరీ వేరు.. ప్రాక్టికల్స్ వేరు. రాజకీయాల్లో అయితే అది ఇంకా ఎక్కువ. ఇది మరోసారి ప్రశాంత్ కిషోర్ రూపంలో నిరూపితమయింది. రాజకీయ సలహాలు ఇచ్చే ఆయన చేసిన రాజకీయాలు ఘోరంగా ఫెయిలయ్యాయి. బీహార్ లో ఆయనకు ఓట్లు కూడా రాలేదు. ప్రశాంత్ కిషోర్ దేశంలోనే నెంబర్ వన్ స్ట్రాటజిస్ట్. రెండు గంటల సలహాలకు కోట్లకు కోట్లు వస్తాయని ఆయన చెప్పుకుంటారు. ఎన్నో పార్టీల్ని గెలిపించానని ఆయన చెప్పుకుంటారు. కానీ సొంత పార్టీ పెట్టుకుని డిపాజిట్లు కూడా రాకుండా గల్లంతయ్యారు. బీహార్ లో మజ్లిస్ పార్టీ కూడా ఓ ఎమ్మెల్యే సీటు గెలిచింది కానీ.. పీకే జనసురాజ్ పార్టీ మాత్రం గెలవలేకపోయింది. గెలుపు సంగతి తర్వాత అసలు ఎక్కడా డిపాజిట్లు తెచ్చుకునే పరిస్థితి లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికలలో ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీ 243 సీట్లలో 238 సీట్లకు పోటీ చేసింది. ఓటు షేర్ కనీసం 5% కంటే తక్కువే వచ్చింది. కొన్ని ఎగ్జిట్ పోల్స్ పది శాతం వరకూ వస్తాయని అంచనా వేశాయి. కాని ఫలితాలు వచ్చిన తర్వాత ఇది 3-5% మధ్య పరిమితమైంది. ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం అత్యధిక స్థానాల్లో నోటా కంటే వెనుకబడిపోయారు. ప్రజలు మాపై విశ్వాసం చూపలేదని జనసురాజ్ పార్టీ అధికార ప్రతినిధి చెప్పారు. పార్టీ క్యాడర్ బలం లేకపోవడం, మేజర్ పార్టీల మధ్య బైపోలార్ పోటీ, టికెట్ డిస్ట్రిబ్యూషన్ తర్వాత మొమెంటం తగ్గడం, కిషోర్ ఒక్కరే ఫేస్‌గా ఉండటం వల్ల క్యాండిడేట్లు ప్రభావం చూపలేదని చెప్పుకుంటున్నారు.



# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ఆలమూరు, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వంద మంది వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి అభివృద్ధికి విశేషంగా కృషి

**- బ్యాటరీ కార్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

వాడపల్లి, :
కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త విక్టరీ బజార్స్ అధినేత గొలుగూరి వెంకట్ రెడ్డి సమకూర్చిన సుమారు రూ.20లక్షల విలువైన బ్యాటరీ కార్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. దివ్యాంగులకు, వృద్ధులకు ఉపయోగపడే బ్యాటరీ కార్లను అందించిన విక్టరీ బజార్స్ అధినేత గొలుగూరి వెంకటరెడ్డిని ఆయన అభినందించారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా స్వామివారి దర్శనానంతరం పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ప్రధాని మోడీ సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ, దేవాదాయశాఖ, రుడా, ఓఎన్జీసీ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. రూ.12కోట్లతో శ్రీనివాసం పేరుతో గదులు, డార్మిటరీల నిర్మాణం జరుగుతుందన్నారు. వాడపల్లి నుంచి రావులపాలెం వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.6 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సంక్రాంతికి వాడపల్లిలో సంక్రాంతి సంబరాలు, గోదాదేవి కళ్యాణం నిర్వహించనున్నామని తెలిపారు. లొల్ల లాకులను అభివృద్ధి చేసి నేషనల్ లెవెల్ బోట్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని తెలిపారు. స్వామివారి అనుగ్రహంతో వాడపల్లిని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. గత ఆరు నెలలుగా విక్టరీ బజార్స్ ఆధ్వర్యంలో ట్రయల్ రన్ గా ఒక ఉచిత బస్సు నడుపుతున్నారని, ఒక్కో బ్యాటరీ వాహనంలో 14 మంది ప్రయాణించేలా, రెండు బ్యాటరీ వాహనాలు అందజేశారని తెలిపారు. భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామని వారు తెలిపారని వారికి వ్యాపార అభివృద్ధి జరగాలని ఆకాంక్షచారు. ఈ కార్యక్రమంలో కాయల జగన్నాథం, ముళ్ళపూడి భాస్కరరావు, పాలూరి సత్యానందం, తోట రజిని, ఏపుగంటి రాజు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షర స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

**- నేటి బాలలే రేపటి పౌరులు**

**- సమ సమాజ నిర్మాణ స్థాపనలో నేటి బాలలే ముఖ్య పాత్ర**

మండపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : నేటి బాలలే రేపటి పౌరులు అన్న జవహర్ లాల్ నెహ్రూ వాక్కు అక్షర సత్యమని మండపేట అక్షర స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్ వంక రాంబాబు (విజ్ఞాన్ రాంబాబు), బొప్పన వెంకట్రావు పేర్కొన్నారు. మండపేట గొల్లపుంత రోడ్డు అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం స్కూల్ డైరెక్టర్ విజ్ఞాన్ రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షర స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రాంబాబు, బొప్పన వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ భారత దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని అన్నారు. ముందుగా జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమ సమాజ నిర్మాణ స్థాపనలో వారిదే ముఖ్య పాత్ర అన్నారు. అటు చదువులోను ఇటు సామజిక అంశాలలోను ఎప్పటి కప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాలని విజ్ఞాన్ రాంబాబు పేర్కొన్నారు. బాలల దినోత్సవ పేరిట విద్యార్థుల్లో శరీర దారుఢ్యాన్ని పెంపొందించే దిశగా స్పోర్ట్స్ మీట్ నిర్వహించి, వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులలో సృజనకు అద్దం పట్టేలా దేశభక్తి గేయాలు, దృశ్య రూపకాలు, సందేశాత్మక నాటికలలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆహూతులను అలరించారు. ముఖ్యంగా తెలుగు భాష వైభవం ఉట్టిపడేలా సుమతీ శతకం, వేమన శతకం, దాశరధి శతకం పద్యాలు చిన్నారులు వల్లె వేసిన తీరు ఆహుతులు అలరించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.





# సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : శ్రీరామ హిందూ ఆధ్యాత్మిక సమాజ సేవా సంఘం తరపున పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని సేవా సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి వాస్తవ్యులు వానపల్లి నాగేశ్వరరావు హరిత దంపతుల సహకారంతో సేవా సంఘం అధ్యక్షుడు విజయ జనార్ధన ఆచార్యులు, కాకినాడ మహిళా ప్రెసిడెంట్ పెద్దింటి జయశ్రీ చేతుల మీదుగా పిఠాపురం గొల్లపేట అంగన్వాడి మరియు రథాలపేట అంగన్వాడీ 1లలో పలు కార్యక్రమాలు చేశారు. బాల బాలికలకు వారి చేత కేక్ కట్ చేయించి, వారికి పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు, పెన్సిల్స్, చాక్ పీసులు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలను ఆశీర్వదించిన దాతలకు సేవా సంఘం అధ్యక్షుడి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల టీచర్లు కనక లక్ష్మి, సిపిడిఓ దుర్గాదేవి, సేవా సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.?





# వైసీపీ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి పుట్టినరోజు వేడుకలు





మండపేట, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : వైసీపీ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం పట్టణంలో వైభవంగా నిర్వహించారు. వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండపేట పట్టణంలో వైసిపి సీనియర్ నాయకుడు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అద్యక్షుడు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి పుట్టినరోజు సందర్భంగా మండపేట ప్రాథమిక వైద్య హాస్పిటల్ గర్భిణి స్త్రీలకి, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట మున్సిపల్ కౌన్సిలర్లు, మండపేట వైసిపి ప్రెసిడెంట్, 29వ వార్డ్ పిల్లి శ్రీనివాస్, మండపేట నియోజకవర్గం వైసీపీ ఆర్టిఐ యాక్ట్ అధ్యక్షుడు, ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, మండపేట నియోజవర్గం వైసిపి సోషల్ మీడియా అధ్యక్షుడు జొన్నపల్లి సత్తిబాబు, రాష్ట్ర వైసీపీ కార్మిక శాఖ సెక్రెటరీ శెట్టి నాగేశ్వరావు, 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కొల్లి వరలక్ష్మి, 8వ వార్డు వైసిపి ఉపాధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, 28వ వార్డు వైసిపి ఇన్ ఛార్జ్ మొండి మురళి, తమ్మ శ్రీనివాస్ రమణ, గుడిమెట్ల శ్రీనివాస్ అందనపల్లి రవి, మట్టపర్తి గనిరాజులు పాల్గొన్నారు.

# బీహార్‌లో బీజేపీ విజయోత్సాహం...
# హుజూరాబాద్‌లో సంబరాలు

బీహార్, సింహగర్జన ప్రతినిధి, నవంబర్ 14 : బీహార్‌లో బీజేపీ ఘన విజయం సాధించిన వెంటనే తెలంగాణలోని హుజూరాబాద్ కేంద్రంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రేపింది. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా సంబరాలు నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీ, టపాసులు కాల్చి, స్వీట్స్ పంపిణీతో హుజూరాబాద్ ఒక్కసారిగా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజూరాబాద్ అధ్యక్షుడు రాముల కుమార్, సీనియర్ బీజేపీ కార్యకర్త మరియు కౌ ఫౌండేషన్ అధినేత కాశెట్టి కుమార్ నేతృత్వంలో కార్యకర్తలు భారీ ర్యాలీగా వీధుల్లోకి వచ్చారు. 'విజయం మా ఆత్మవిశ్వాసం కాదు%ౌ% ప్రజల విశ్వాసం ఫలితం' అంటూ నినాదాలు మారుమ్రోగాయి. కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ "ఈ విజయం యాదృచ్ఛికం కాదు. ఇది ప్రజలు నమ్మిన నాయకత్వానికి వచ్చిన గౌరవం. బీహార్‌లో మొదలైన గెలుపు గాలి తెలంగాణలో కూడా మార్పుకు దారి తీస్తుంది. మా పనితీరు, మా సిద్ధాంతయిఇవే మాకు బలం" అని ఘాటుగా అన్నారు. హుజూరాబాద్ అధ్యక్షుడు రాముల కుమార్ మాట్లాడుతూ "కార్యకర్తల శ్రమే పార్టీకి శక్తి. బీహార్ విజయంతో మా శక్తి మరింత పెరిగింది. హుజూరాబాద్ లో కూడా రాబోయే రోజుల్లో ఇదే ఉత్సాహాన్ని ఫలితాల్లో చూపిస్తాం. ఇక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారుఆ మార్పును బీజేపీ నే అందిస్తుంది" అని స్పష్టం చేశారు. సీనియర్ కార్యకర్త కాశెట్టి కుమార్ తమ అభిప్రాయం తెలియచేస్తూ "బీజేపీ విజయాలు కేవలం ఎన్నికల ఫలితాలు కావు.. అవి దేశ దిశను తీర్చిదిద్దే తీర్పులు. బీహార్ విజయం దేశవ్యాప్తంగా ఎదుగుతున్న రాజకీయ స్పృహకు ప్రతీక. మా ప్రాంతంలో యువత బీజేపీ వైపు ఆకర్షితమవుతోంది. రాబోయే రోజులు పార్టీకి మరింత బలంగా నిలుస్తాయి" అన్నారు. హుజూరాబాద్ అంబేద్కర్ సెంటర్‌లో ప్రారంభమైన ఈ సంబరాలు రాత్రి వరకు కొనసాగాయి. స్వీట్స్, టపాసులు, నినాదాలు ఇవన్నీ స్థానిక రాజకీయ వేడి మరింత పెంచాయి.







## తెలుగు సినిమా పరిశ్రమలో అత్యంత దురదృష్టవంతులైన నటీనటులు ఎవరు?



రంగనాథ్ ఆజానుభావుడు, స్ఫురద్రూపి, మరియు చక్కటి గొంతుతో అద్భుతమైన వాచకంతో డైలాగులు చెప్పేవాడు. అయినా హీరోగా కొన్ని రోజులే మురిపించాడు. దురదృష్టం వెంటాడి, అవకాశాలు రాక ఖైదీ చిత్రంతో (1983) సహాయ పాత్రలు వేయడం అది కొన్ని రోజుల వైభవమే. భార్య ఆక్సిడెంట్ తో ఆమెని చూసుకోవడానికి ఇంటికి పరిమితం కావడంతో మరుగున పడ్డాడు. తిరిగి కొన్నిరోజులకి రంగ ప్రవేశం చేసినా... తెలుగు చిత్ర పరిశ్రమ అరకొర పాత్రలకే పరిమితం చేసింది. అతని ప్రతిభకి తగ్గ గుర్తింపు లేని పాత్రలే చివరి వరకు పోషించాడు. అతని జీవితంలో ఒడిదుడుకులు, దురదృష్టం అతని సినీ జీవితానికి ప్రతిబంధకమై అతనికి రావల్సిన గుర్తింపు రాకుండా చేసాయని చెప్పవచ్చు. ఉదయ్ కిరణ్ ఆత్మహత్యకి స్పందిస్తూ 5నిమిషాలు తనతో మాట్లాడితే బతికే వాడు అన్న రంగనాథ్ చివరికి తనే ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దురదృష్టకరంగా చెప్పుకోవచ్చు. వాణిశ్రీ, లక్ష్మి లాంటి అగ్ర హీరోయిన్లతో నటించినప్పటికి ఎందుకో వెనుకబడి కనుమరుగయ్యాడు. క్యారెక్టర్ ఆర్టిస్టుగా గొప్పగా నటించినప్పటికి ఎందుకో ఏనాడు గొప్ప ఊపులో కనిపించలేదు. తెలుగు చిత్రపరిశ్రమ అతని ప్రతిభని సరిగా వినియోగించుకోలేదు.



# ఊచకోత కోసిన వైభవ్ సూర్యవంశీ...

**- 42 బంతుల్లోనే 144 రన్స్ -ఏసీసీ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో ఇండియా-ఏ శుభారంభం**

**-వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర శతకం-11 ఫోర్లు, 15 సిక్సర్లతో సునామీ-కెప్టెన్ జితేష్ శర్మ అద్భుత అర్ధశతకం... 32 బంతుల్లో 83 నాటౌట్**

**-యూఏఈ ముందు 298 పరుగుల కొండంత లక్ష్యం-బంతితో రాణించిన గుర్జపనీత్ సింగ్... 3 వికెట్లు కైవసం**

**-148 పరుగుల తేడాతో యూఏఈపై ఇండియా-ఏ ఘనవిజయం**

ఏసీసీ మెన్స్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో ఇండియా-ఏ జట్టు అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. గ్రూప్-బిలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)తో జరిగిన టీ20 మ్యాచ్‌లో యువ భారత జట్టు బ్యాటింగ్, బౌలింగ్‌లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించి 148 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడిన విధ్వంసకర శతకం, కెప్టెన్ జితేష్ శర్మ మెరుపు ఇన్నింగ్స్ ఈ విజయానికి ప్రధాన కారణమయ్యాయి.

దోహాలోని వెస్ట్ ఎండ్ పార్క్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇండియా-ఏ కెప్టెన్ జితేష్ శర్మ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, జట్టు స్కోరు 16 పరుగుల వద్ద ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య (10) రనౌట్‌గా వెనుదిరగడంతో భారత్‌కు తొలి ఎదురుదెబ్బ తగిలింది. ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ, మరో బ్యాటర్ నమన్ ధీర్‌తో కలిసి యూఏఈ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ముఖ్యంగా సూర్యవంశీ ఆడిన తీరు విధ్వంసాన్ని తలపించింది. కేవలం 42 బంతులు ఎదుర్కొన్న అతను ఏకంగా 11 ఫోర్లు, 15 సిక్సర్లతో 144 పరుగులు చేశాడు. 342.86 స్ట్రైక్ రేట్‌తో పరుగుల సునామీ సృష్టించాడు. నమన్ ధీర్ (34)తో కలిసి రెండో వికెట్‌కు 57 బంతుల్లోనే 163 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. కెప్టెన్ జితేష్ శర్మ కూడా తనదైన శైలిలో చెలరేగాడు. కేవలం 32 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 83 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి ఇతర బ్యాటర్ల నుంచి కూడా సహకారం అందడంతో ఇండియా-ఏ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 297 పరుగుల కొండంత స్కోరు సాధించింది. యూఏఈ బౌలర్లలో ప్రతీ ఒక్కరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

అనంతరం 298 పరుగుల అసాధ్యమైన లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ జట్టు ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి ఆ జట్టు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. భారత పేసర్ గుర్జపనీత్ సింగ్ తన కచ్చితమైన బౌలింగ్‌తో యూఏఈ టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. కేవలం 18 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. యూఏఈ జట్టులో సొహైబ్ ఖాన్ (41 బంతుల్లో 63) ఒంటరి పోరాటం చేసినప్పటికీ, అది ఓటమి అంతరాన్ని తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడింది. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 149 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లలో గుర్జపనీత్‌కు తోడుగా హర్ష్ దూబే 2 వికెట్లు, యశ్ ఠాకూర్, రమణ్ దీప్ సింగ్ చెరో వికెట్ తీసుకున్నారు. ఈ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఇండియా-ఏ టోర్నీలో తమ ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించింది




# బాలకృష్ణ 'అఖండ-2' నుంచి 'తాండవం' సాంగ్ ఇదిగో...

## -ఫ్యాన్స్ కు పూనకాలే!

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2' సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్డేట్ వచ్చేసింది. ఈ చిత్రం నుంచి 'తాండవం' పేరుతో ఓ పవర్‌ఫుల్ పాటను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. విడుదలైన కాసేపటికే ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారి, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పాటకు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కల్యాణ్ చక్రవర్తి రాసిన పవర్‌ఫుల్ సాహిత్యానికి, ప్రముఖ గాయకులు శంకర్ మహాదేవన్, కైలాశ్ ఖేర్, దీపక్ బ్లూ తమ గాత్రంతో ప్రాణం పోశారు. పాటలోని యాక్షన్ సన్నివేశాలు, బాలకృష్ణ ఎనర్జిటిక్ లుక్స్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గతంలో సంచలన విజయం సాధించిన 'అఖండ'కు సీక్వెల్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. బాలకృష్ణ చిన్నకుమార్తె యం. తేజస్విని సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. 'అఖండ 2' చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదల చేసిన తాండవం పాటతో ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇవ్వనుంది.




Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com